"పద్మశ్రీ" "బుఱ్ఱకథ పితామహ"

నాజర్, గారిచే రచింపబడిన

"పల్నాటి యుద్ధం"

(బుఱ్ఱకథ)



"పల్నాటి యుద్ధం"

(బుఱ్ఱకథ)



రచన :

"పద్మశ్రీ" "బుఱ్ఱకథ పితామహ"

నాజర్

శ్రీరామ బుక్ డిపో,

విజయవాడ - 2.

వెల : రూ. 10-00

పరిచయం

ఇది బుర్రకథలో నాజరు యుగం, బుర్రకథ చెప్పడములోనే గాక కథా రచనలోకూడా నాజరు అందె వేసినచేయి.

పల్నాటియుద్ధం నాజరు తొలిరచన ప్రజానాట్యమండలి ఆవిర్భవించిన కొత్తలో అనగా 1945 లో నాజరు బుర్రకథను రచించి చెప్పడము ప్రారంభించాడు. నాజరు దళంవారు గత 20 సంవత్సరాలలో కొన్ని వేల సార్లు యీ కథ చెప్పి కొన్ని లక్షల మంది ప్రజానీకాన్ని వుర్రూతలూగించారు. ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీ వేదికలపై కథతోపాటు రాజకీయాలను గూడ మేళవించి మంచి రసవత్తరముగా చెప్పి అసంఖ్యాక ప్రజానీకాన్ని కమ్యూనిస్టుపార్టీ వైపు మరలించుటకు యెంతో తోడ్పడ్డారు కవిగా, కళాకారుడుగా సేవచేయుచున్న బుర్రకథ పితామహుడు నాజరుకు మా విప్లవాభివందనములు. మున్ముందు వారి కలంనుండి యింకా యెన్నో ఉత్తమ రచనలు రావాలని ఆకాంక్షించుచున్నాము.

సోషలిస్టు పబ్లికేషన్స్

అంకితం

నా అభివృద్ధికి తోడ్పడిన

ముఖ్యులలో ముఖ్యుడయిన

నా

పురుషోత్తానికి

బుర్రకథలు నేర్చుగొన తలచినవారికి

షేక్ నాజర్

బుర్రకథ పితామహ

కొరిటిపాడు, అమరావతిరోడ్, గుంటూరు.

ప్రార్థన

శ్రీ భారతమాతా
మాంపాహి జనహిత

సంపూర్ణ స్వారాజ్యాకాంక్షి
సుఖశాంతికి మకుటంబగు
సువిశాల సమభావ సమన్వితపూజిత ॥సా॥

మందలాది ప్రవహించెడి వరనదులే
వింధ్యా హిమశైలముల్
బంగరు పొలములతో నలరారెడు
అందచంద బృందావనవాసిని ॥సా॥

సోదరభారత వీరుల్లారా ॥తం॥
వీరమాతలౌ వనితల్లారా ”
శ్రీగల భారతమాతను దలచి ”
శ్రీనాధుని పోతన్ననుదలచి ”
కాళిదాస వరకవులను దలచి ”
భరతశాస్త్ర పండితులను దలచి ”
జోడుగుమ్మెటలు తాధిమియనగ ”
తోడుగవంతలు జోరుగపాడగ ”
రాగతాళ గీతాదినృత్యముల తంబురకథవినుడీ

వ॥ యిప్పటికి 800 ల యేండ్లనాడు జరిగిన యీ పలనాటి వీర గాధ శ్రీనాధకవిరాజు చంద్రవంకకు జెప్పిన తెరంగున మనమిచ్చట చెప్పంబూనితిమి. వినేవారు యెట్లావిన వలెనయ్యా ?

స్వతంత్రదీక్షను మనముననిడు కొని - శ్రద్ధగవినవలెరా
అల్లరిజేయక పిన్నపెద్దలు - ఆలకించవలెరా
వినరాభారత వీరకుమార - విజయమె మనదేరా
ప్రాకటముగ నే జెప్పెడికథను - ప్రాజ్ఞులారావినుడీ

శ్రీవిలిసిల్లెడి తెలుగుదేశ మకు - టాయమానమైన
వీరగడ్డ పలనాడువన్నెకు - వాసి కెక్కినదిరా
వీరులెందరో పుట్టిపెరగినా - పుణ్యభూమియదిరా
వీరమాతలను గన్నతల్లి రా - మరపురాదుమనకు
వీరయోధులా వేదిరక్తము - విరజిమ్మినసీమ
ధారుణిలో ఆంధ్రావని - పౌరుష మెరిగించినసీమ
కోడెగిత్తలకు పాడిపశువులకు - యీడులేనిసీమ
కోడిపుంజులకు కొమ్ముపొటేళ్ళకు - జోడులేనిసీమ
ఆపలనాడును అనుగురాజు - పాలించుచున్నాడు
అనుగురాజుకు బ్రహ్మనాయుడు - మంత్రిగనున్నాడు

వ॥ ఇట్లుండ కొన్నాళ్ళకు అనుగురాజు కాలధర్మ మొందెను. ఆయన పెదకుమారుడు అయిన నలగామరాజుకు పట్టముగట్టి నలగామరాజా పిన్నవయస్కుండగుటంజేసి బ్రహ్మనాయుడే ఆ రాజ్యయంత్రము నడిపెనట. ఎట్లన-

రగడ - పహిడిరాగము

యెక్కువతక్కువ మతవిభేదము - అక్కరలేదనుచు
వక్కటిగ ప్రజలందరుండ తా - చక్కగయోచించి
చాకలి, మంగలి, మాలమాదిగ - సర్వజనులకెల్ల
ఏకపంక్తిలో విందుభోజనము - యేర్పాటుజేసి
చాపకూటి సిద్ధాంతముపేరిట - సాగించెను ఘనుడు
సాహసియగు యా బ్రహ్మనాయునకు - సాయపడిరి ప్రజలు
మాలకన్నమను బ్రహ్మనాయుడే - ప్రేమతో పెంచాడు
కన్నమదాసును సేనాపతిగా - జేసెను బ్రహ్మయ్య

తధిగిణతోం —

వర్ణధర్మమను వుక్కుచట్రమును - వ్రయ్యలు జేసాడు
హెచ్చుతగ్గులను రూపుమాపగ - దీక్షబూనినాడు
సర్వమానవ సమానత్వమును - స్థాపనజేయుటకై
ధైర్యముగ ముందంజవేసెనా - ధీరుడు బ్రహ్మయ్య

వ॥ యీ సంఘ సంస్కరణ, హరిజనోద్ధరణ కార్య క్రమాలు ప్రజలందరు ప్రేమతో ఆదరించుచుండిరి. కానీ—

రగడ – మోహన రాగము

పెద పెదలకు పెత్తందారకు – ఏకపట్టైనయ్యా
లేమి లేదు యీ చాపకూటి సి – ద్ధాంతము సుతలాము
మట్టిగలిసె కులకట్టుబాటులని – తిట్టుచు లోలోన
కట్టుపంచలను కదలకుండగా – పుట్టగోచిలెట్టి
మెట్టెలాగ పైగుడ్డలనే నడి – కట్టులు బిగగట్టి
పట్టెపట్టును విడువమనుచు మీ – సములు పట్టెనువ్వా
ఒప్పంగ పెద్దలు పెత్తందారులు – వృజీలు వృజీలున్
చెప్పకొనుచు బ్రహ్మయ్య దాపునకు – చేరిరి కోపమున
యెప్పుడుపుట్టెనో యీ మతధర్మ – లెందుకు పుట్టెనవో
యిప్పుడు వీటిని త్రోసివేయ మే – మొప్పము బ్రహ్మయ్యా
అని యివ్విధమున స్వార్థపరులు బ్ర – హ్మయ కెదురుదిరిగె

వ॥ యివ్విధంబున పెద్ద పెద్దలు బ్రహ్మయ్యను యెదిరించిన సమయంబున

రగడ – ముఖారి రాగము

సాగినాదిరా నాగులేటి దొరసాని – నాగసాని
అధికారము చేబట్టుట కిదియే – అదనని దలచింది
నాగమకంటిలో ఆశారేఖే – నాట్యమాడినాదా
కూడదీసె నభివృద్ధినిరోధక – కూటమినంతటిని
అట్టహాసముతో పెద్దల దరిని – డిట్టవరచినాది
వొట్టునుమా యీ పట్టుపీకిలిమా – పుట్టువు నీళ్ళంది

తదిగిణతోం – మోహనరాగము

అని యివ్విధమున పెదలందరిని – రెచ్చగొట్టినాద
నాగమాంబ సైన్యాల గూర్చుకొన – వేగమె పూనింద

మాలకూటి రాజ్యమ్ముపోయి తీ - రాలని లేచింద
విప్పోరపడి ఆ పలనాడంతా - నిదిరే మానింద

వ॥ నలగామరాజు కిది ప్రాణాంతకము కాగా నాగమ్మతో సంప్ర తించి తన అస్థానమందు రెండవమంత్రి పదవి నిచ్చెను.

వ॥ యీ నాగమ్మ వెలాంటిదయా—

చిననాడే విల్లుబట్టెరా ॥సై॥
చిన్నప్దె విల్లెక్కు బెట్టెరా ,,
నింగిలాపిట్టనే గొట్టెరా ,,
నీటిలో చేపనే గొట్టిందా ॥భళా॥
అల్లనాడె క త్తిదూసెరా ,,
అల్లపుడె సాములకుడాసెరా ,,
క త్తికదిలే తీరుగాంచితె ,,
కన్నులకు మిరుమిట్లు గొలిపేనా ॥భళానంటి॥
గుఱ్ఱమెక్కి క త్తిబట్టితే
గుఱ్ఱానికే భీతిలేదురా
పరవళ్ళు త్రొక్కెను గుఱ్ఱము
పై పైకిలేచెను గుఱ్ఱము
క త్తిడాలు చేతబట్టెను
బాకుబల్లెము చేతబట్టెను
విల్లనంబులు చేపట్టెను
పంచకళ్యాణిని యెక్కిందా ॥భ॥
తలతోక కాపాడు క త్తిరా
తళతళా మెరిసేటి క త్తిరా
కాలానికి నాలుక క త్తెరా
శత్రుసేనకు మిత్తెరా ॥భళానంటి॥

నాగసాని పేరంటేనే పసిపాపలు పాలుముట్టరురా ॥భ॥
పల్లమల్లపై నాగమగుఱ్ఱము - కదనేద్రొక్కిందా
యెక్కడజూచిన నాగమాంబరా తా యయినాదా

వ. యిట్టి ఘటికురాలు నాగమ్మ మంత్రియయిన నాటినుండి నరసింగరాజుతో నరశింగరాజా! మీ యన్నకు పుత్రులులేరు; పేరమ్మ తొక్కతే కుమార్తె; రేపు నీయన్న ముదుసలుడైన అలరాజుకు యీ రాజ్యమును కట్టబెట్టును; ఎవ్వడు బ్రతికితే వాడే; బాగుగా యోచించుకొనుము. నా మాట విన్నచో నిన్ను ఈ ధరామండలమునకు రారాజును చేతునన దురాశపరుడైన నరసింగరాజు నాగమ్మకు అండదండ యయ్యెను. నాటి నుండి నాగమ్మ—

రగడ — రాగము ధన్యాసి

నాయునిపై కవ్వించి కయ్యమునకు — కాలుదువ్వసాగె
పిన్న పెద్ద అంతర్యం బెరుంగక — ప్రేలజొచ్చినాదా
కిన్నామిన్నూగానక నాగమ — చిన్నమాటలాడ
కరుణామయుడౌ బ్రహ్మనాయుడికి — కానిమాటలాడ
కామరాజు కిది ప్రాణాంతముగ పరిణమించెనయ్యా
రోజురోజుకు యింటాబైటా — పోరుమీరెనయ్యా
రెండుకతులొకవరలో యిమడవని — ఇచ్చితముగనెంచి
చిన్నతమ్ములగు బాలరాజులను — చేరబిలచినాడు

వ. తమ్ములారా!

రగడ — ఝుంఝూటిరాగము

బాలలారా మాచర్లసీమ మీ — భాగరమన్నాడు
యేలుకొనుడు బ్రహ్మయ్యమంత్రి మీ — పాలిటి తండ్రివలె
నిలచియుండి పరిపాలన విధులను — తెలియబలుకుచుండు
దేశమందు నే డెన్నోరీతుల — ద్వేషము బలిసింది

బ్రహ్మనాయునకు నాగసానికి — పగలు మించెనయ్యా
యిందుమూలమున యెన్నోచిక్కులు — రానున్నవిగాన
వెయ్యేండ్లున్న పేరుతప్పదను — సామెతవినలేద
పోరుమపుటకు యింతకన్న — ఏదారిలేదులేదు
తీరిపోను యీ నాటితో మనకీ — తగవులు అన్నాడు

వ. నాటినుండి బాలరాజులు బ్రహ్మయ్య మంత్రిత్వమున మాచెర్ల సీమ నేలుచుండిరి. నాగమ్మ మంత్రిత్వమున నలగామరాజు గురజాల పరగణాల యేలుచుండెను. బ్రహ్మనాయుని పరిపాలనలో మాచెర్ల సీమ యెలా యున్నదయా——

మల్లి దేవులు – పాలించేసీమ ॥తందాన-తందాన-తందన॥
ఎల్లవిధమ్ములా – విలసిల్లుచుండె ,,
ప్రజలపాలిట – పెన్నిధి బ్రహ్మన్న ,,
కోటగట్టె బల్ – సీటుగ బ్రహ్మన్న ,,
పల్లెపల్లెకో – పాఠశాలగట్టె ,,
పల్లెలందు – గ్రంథాలయాలుబెట్టె ,,
చెన్నునిగుడి మా – చెర్లయందు గట్టె ,,
అన్ని కులమ్ములు – హారతులుదేబట్టె ,,

వ. అప్పుడు——

రగడ – గౌడ రాగము

పెద్దలంత పరుగెత్తిరి నాయకి – వద్దకు వేవేగ
హద్దుమీరినది నాయునిపాలన – అమ్మా నాగమ్మా
మాలహాటిరాజ్యంబై పోయెను – అమ్మా మాచెర్ల
మాలపిల్లలు కాపు పిల్లలు – కలసి చదువుతారా?
గాలిమేడలై మనకోరికలు – కూలిపోవునమ్మా
నాగమ్మా మమ్ముద్ధరించమని – సాగిలపడ్డారు

వ. ఆరీతి వాపోవు పెద్దలను వోదార్చి నాగమ్మ——

రగడ – శ్రీరాగము

నాగుమాంబ మాచెర్లనుజూచి – అసూయపడినాది
చాలకోపమున నాగుమాంబ నల – గామరాజుతోడ
కీలుబొమ్మ మంత్రిత్వము నాకిది – యేలబొమ్మనంది
వెళ్ళెద నీ అధికారము లేని – కొలువేలన్నాద

కండ్లువిరిగి నలగామరాజు తా - కలవరపడె వేగ
నాగమ్మా నీ చేతిబలుపునే - నమ్మితి నన్నాడు
నాగమ్మా నీ యిచ్చవచ్చినటు - యేలుము అన్నాడ

వ. యీ ప్రకారంబున సామదాన భేద దండోపాయంబుల నలగామ వీరసింగరాజులను లొంగదీసె, నాగమ్మ బాలరాజులకు నలగామరాజు పేరుతో ఒక జాబు వ్రాసె: యెట్లనా —

(తందాన పరస)

శ్రీమన్మహావీర కామేంద్రవిభుడా	తందాన॥
మానభూషణులకు మల్లి దేవులకు	,,
దీవించిపంపు సందేశమేమనగ	,,
నేడు సంక్రాంతికి క్రోడేపు గుట్టకడ	,,
కోడిపందాలా వేయనెంచాము	,,
పందెంబునోడు భూపాలకులెల్ల	,,
కోడికి నెదురోడు క్రోడెగాంద్రెల్లా	,,
పాలొన విజయంబు బడసిపోవచ్చు	,,
అని యిట్లు నలగామరాజు కబురంపె	,,

వ॥ బాలరాజులతో బ్రహ్మనాయుడు కొలువై యున్న సమయమున ఈజాబు చూచి బ్రహ్మనాయుడు ఏమంటున్నాడు—

రగడ - తిలకామోద్

కామరాజుకీ ప్రేమయెప్పుడు - కలిగిందన్నాడూ
కాదుకాదు ఆ రాజుపంపినది - కాదని అన్నాడూ
నంగనాచి నాగమ్మ పన్నిన పన్నాగమె - నన్నాడూ
నాగసాని ఆడింది ఆట పాడింది పాటఆయె
ఈయేటికి సంక్రాతికి - ఈ బెలు బరిసెలు వసాయి
యీయేటికి నలగొండలపై గా - దూకును గుర్రాలు
బాలులే వద్దీ యీ అన్నదమ్ముల - సరసాలన్నాడు

వ॥ బాలరాజులు అది విని—

కామరాజు బలగాన్ని జూచి భయ - మందనేల మనము
యేమ్రివ్రాసినా యెవరువ్రాసిన - వెళ్ళదమన్నారు
మీరివచ్చు నాగమ్మ బరిసెలా - పదునెంతన్నారు
పారుబోతు నాగమ్మ పుంజులా - పదువెంతన్నారు
వెళ్ళవచ్చు మా చెర్ల కోళ్ళ పరవళ్ళు జూపవచ్చు
మనపుంజులు గురజాల కోళ్ళను - గోటజిమ్ముతాయి
అనవిని యెల్లరు భళీభళీ యని - పయనము గట్టారు

అందేన పందెగాండ్లురా ॥సై॥
అందమయిన పుంజులెత్తిరి ,,
పాతలుక త్తులు దీసిరి ,,
సానమీదే సాదిరి ,,
నూనెల మెరుగుబెట్టిరి ,,
గజ్జల చెడీల్ గట్టిరి ,,
గంతులువేయుచు కదిలారా ,,

వ॥ అటు గురజాల నుండి నాగమ్మ పక్షమువారు—

పేరుగొన్న పందెగాండ్లురా ॥సై॥
పొరుగల కోళ్ళనెత్తిరా ,,
సాధనజేసి వారురా ,,
సారాజాడీ బండ్లురా ,,
భేరీవాయిద్యాలురా ,,
జోరు జోరుగా మ్రోతాగిరా ,,
దారులన్ని తెగనడిచారా ॥భళానంటి॥

వ॥ యివ్విధంబున యిరుపక్షములవారును కోడేరు గుట్టలవద్ద అలరాజు మధ్యవర్తిత్వమున పందెముకు దిగిరట యెట్లనా? నాగమ్మ పక్షమున మువ్వల భీమన్న, నాయని పక్షమున బాలగోపన్న.

లెక్కతాడులే తీసిరా ॥సై॥
వొక్కొక్క పుంజునే జూచిరా ,,
ఈక వరుసనే జూచిరా ,,
యెలపై పుంజులు దించారా ॥భళానంటి॥
నాయకి పుంజు నాయనా ॥సై॥
నాలు ఝాములా పుంజురా ,,
బరిపక్కల పగలదన్నేరా ,,
బ్రహ్మయ్య పుంజే పారిందా ॥భళానంటి॥

వ॥ మాచెర్ల వారి పుంజు పారిపోవటం జూచి నాగమ్మ వెంట వచ్చిన సుద్దులవాడు ఏమంటున్నాడు—

పలనాటి మిద్దెలకు వాసాలులేవు ॥తందాన॥
కొండేటి బ్రాహ్మలకు మీసాలులేవు ,,
మాచెర్ల కోళ్ళకు రోషాలు - లేవయ్యా ,,

వ॥ యీ పాట విన్న మాచెర్ల దొరలు —

భగుభగునే మండిరి ॥సై॥
పట్టి మీసముల దువ్విరి ,,
కరకర కోరలు నూరిరా ,,
కాకిడేగనే దించారా ॥భళానంటి॥
వీరైన బ్రహ్మయ్య డేగరా ॥సై॥
అరవడి పరవకి జేసెరా ,,
తాటించె తన్నసాగెరా ,,
నాగమ్మకోడి సోదరా ,,
తతక్కధోం
కావుకావుమని అరచిందా ॥భళానంటి॥
కాలికిబుద్ధి చెప్పిందా ,,
తపుడుమేసినా కోడిరా ,,
తన్నుకు పారిపోయిందా ॥భళానంటి॥

వ॥ యీ రీతి గురజాలకోడి పారిపోవటంజూచి మాచెర్ల వారి వెంటవచ్చిన సుద్దులవాడు ఏమంటున్నాడు—

పలనాటి మిద్దెలకు వాసాలులేవు ॥తంధాన॥
కొండేటి బ్రాహ్మలకు మీసాలురేపు ,,
గురజాల కొళ్ళకి రోషాలులేవయ్యా ,,

రగడ – మాండు దురితము

గురజాల వీరులు రోషమెక్కి – బల్ – కొరకొరలాడంగ
కామరాజు గుర్రెక్కి రజేసిబల్ – తామసమున లేచి
కాచుకొండి కడసారి పందెమని – గడిమి పలికినాడు
వోడినవారము రాజ్యమువీడద – మేడు యేడు లనియె
రోషంబున గురజాల వీరులు సై సై యన్నారు
గెలుపుకోపులో బాలరాజులు – భళిభళి యన్నారు
రాజుకున్న యీ కోడిపోరు – రారాజుల పోరాయె

వ॥ అలరాజు బ్రహ్మనాయుడు కూడదని ఎంతజెప్పినా వినక యిరుపక్షములవారు కడసారి పందెములకు గడంగిరి. యెట్లనా—

మాచెర్ల రాజులూ నాయనా ॥సై॥
జాతికోడినె పెంచిరా ,,
నాయకరాలు సోదరా ,,
పుంజుల్లోపుంజు గానిది ,,
పెట్టల్లోపెట్ట గానిది ,,
పెట్టమాటనె దించిందా ॥భళానంటి॥
నీకైన మాచెర్ల పుంజురా ॥సై॥
నోటబట్టి పెట్టమారిని ,,
దెబ్బమీద దెబ్బ కొట్టెరా ,,
పెట్టమారి నేల గరిచిందా ,,

కాళ్ళు వణికె నాగమ్మకు ॥సై॥
కళ్ళుతిరిగె నాగమ్మకు ,,
జి తులమారి నాయకి ,,
నెత్తురుజెండా యె తెగా ,,
జుట్టును తా విరబోసెరా ,,
దయ్యము లాగా నాయకి ,,
ఆ కయ్యములోనా నిలచిందా ॥ భళాసంటి ॥

వ॥ నాగమ్మ ఆకారాన్ని చూచి తన దృష్టిని మరల్చి బ్రహ్మయ్య తలవంచుకొనెను నాగమ్మ యిదే సమయమని భీమన్నకు సౌజ్ఞ చేసెను. అంత భీమన్న పెట్టమారిని బ్రహ్మయ్య పుంజుపైకి వుసికొల్పగా—

నోటబట్టి బ్రహ్మయ్య పుంజునేకొట్టె పెట్టమారి.

"గీ॥ బ్రహ్మనాయని యింజారి బెరసపుంజు
నెత్తురు ప్రేవలు జీరాడ నీల్గి కెగసి
పెట్టమారిని రెట్టలు చిట్ట దన్ని
జీవములు బాసె మాచెర్ల జాతిపుంజు.

గీ॥ చావకనె పారినది గురజాలమారి
చమరి బరిమీద నొరిగె మాచెర్ల పుంజు
ధర్మ నిర్ణయ మగుదాక తడయ కామె
కసరి నాగమ్మ వేయించె కంచు ఢక్క."
(త్రిపురనేని రామస్వామి చౌదరిగారు)

నాగమదేవికి జైయని లేచెను నాగమ్మ మూకంతా
సాగెను యీలలు చప్పట్లు బహు—ఆగడముగమాయె

వ॥ అప్పుడు నాగమ్మ బ్రహ్మనాయనితో యేమంటుంది

రగడ—రాగము ఆనందభైరవి

పందెమందునా వోడిపోతివా – బావా బ్రహ్మయ్య
పందాలకు పై పందాలకు – దిగవద్దని చెప్పితినే
చవటి ప్రతిష్ఠను బోకమీరు – మాచర్ల నేలకోలేరే

పందెమువేయకు బావా మా గుర - జాలతో యిక ముందు
వ॥ అన విని బ్రహ్మయ్య—
బ్రహ్మనాయని కంటికొనలో - విషాదము వొలికిందా
కానివాడు పరుసాలకు బోయిన - ఫలమిదియన్నాడు

వ॥ అప్పుడు వారంతా—

ఆడినమాటను తప్పక దేశము వీడుదమన్నాడు
అడవులపాలయి ఆకులలము తిని-ఆకలి నాపుకొని
నడచి నడచి పడరానిపాట్లు బడి - మేడపిచేరారు

వ॥ యీరీతిన నాయకురాలి మాయజూదమునవోడిన బాలరాజులు బ్రహ్మనాయుడు బంధుమిత్ర సకుటుంబ సమేతంబుగా వీర మేడపిలో నివసించుచుండె—

వీరమేడపిలో యేడు యేడులు - గడచిపోయెనయ్యా
తిరిపోయినది గడువనివారికి - తేటపడిన పిదప
అలరాజును తమ రాయబారిగా - అంపిరి గురజాల

వ॥ రాయబారిగా వచ్చిన అలరాజు కొలువున ప్రవేశించి కుశల ప్రశ్నలైన యనంతరంబు నలగామరాజుతో తన రాక నెరింగించె యెట్లనా—మామా!

గీ॥ మీరు బెట్టిన గడువెల్ల తీరెనయ్యా!
వారి మాచెర్ల నిక మీరు వారికిచ్చి
బంధుమిత్రులు తగవులు బాపుదయ్యా!
సుగుణధనులార! గురజాల సుజనులార!

రగడ మోహనరాగము

అని యివ్విధమున బల్కుచున్న-అలరాజుతో నాగమ్మ
తలకొకముక్కను జేసిన దేశము - బలము తగ్గిపోయి
కాకులుచింపిన వి సరిలాగా - కాక మానదయ్యా
మారికూటి రాజ్యమైపోయెను - మాచర్లానాడు

మాలకూటి రాజ్యమ్ము మేలు చే-కూర్చుదు నలరాజా
ఎంతోకాలము ఏలబోడు మీ-మామ కామరాజు
మీకూ మాకూ అందరికైక్యత-మేలగు నలరాజా
నేడో రేపో నీవీరాజ్యము-నేలుదు నలరాజా

వ. అన విని అలరాజు అమ్మా నాగమ్మా! యిప్పటి నీ మేలు యింతవరకు వచ్చింది. యిక చాలు తల్లీ! మామా నలగామరాజా! యింత వరకు కన్నతండ్రివలె మిమ్మెత్తి పెంచి మీ మేలే తనమేలుగా భావించి పలిపించెడి___

పాట

బ్రహ్మన్న మాటలను మామా వినుమా
పగను వృద్ధిబొందించు భ్రష్టులే
పోరుమాన్పు పుణ్యాత్ములులేరు
పోరు నష్టి పొందు లాభమందుకు
పోరు తగదు భూమి నేరికైనా ॥మామా॥
బ్రహ్మన్న మాటలను-మామావినుమా

వ. అలరాజు మాటలాలించి నలగామరాజు నాగమ్మవంకజూచె.

రగడ — శ్రీరాగము

కన్నులు నిప్పులురాలగ నాగమ-అలరాజులు జూచి
కటకట కోరలు నూరుచు నాగమ-గదిమి పలికినావా
తెలుసునులే నీతిబోధ పొ-మ్మన్నది నాగమ్మా

గెలుచుకొంటిమీ రాజ్యము మేమా-బాలరాజులొద్ద
రాజ్యము వీరభోజ్యమన్నదే-రాజనీతి రాజా
భిక్షబెట్టునది కాదుపోవయా-రాజ్యం అలరాజా
రోసమున్నచో-మమ్ము గెల్వమని పలికెను నాగమ్మ

వ. అప్పుడు అలరాజు అమ్మా నాగమ్మా!

రగడ — కన్నడ రాగము

వందెముబెట్టి అన్నదమ్ములా-పగలుబెట్టినావు
కలతలేయుంగని పలనాటికి-గతులు తెచ్చినావు
యింతపైనా నీ వేమిచేతువో-చేయుము నాగమ్మ
యేమిజేసినా నీ కెదురేదీ-సీమలో అన్నారు
నాకెందుఁకలి గొడవలన్ని-నేసేగద తపమనకు
కృష్ణా రామా యనుచు తపమను-గడిపెద నన్నాడు

వ అని యీ ప్రకారంబునా అలరాజు కొలువువీడి వెళ్ళుచుండ-

వ. అప్పుడు నాగమ్మ నరసింగరాజుతో —

రగడ — మోహనరాగము

పలనాటికి పట్టాభిషిక్తుడీ - అలరాజన్నాది
అలరాజే మీ అన్నకు ముద్దుల - అల్లుడు అన్నాది
అలరాజే నీ పక్కలోబల్లెము - తెలియుమ నన్నాది
ఆలోచింపక నీ పిడికత్తికి - బలియిదు మన్నాది

వ. యివ్విధంబున నాగమ్మ నరసింగరాజులు అలరాజును హత్య చేయించే ప్రయత్నంలో వున్నారు.

యిక అంతఃపురంలో పేరిందేవి యెలా వుందయ్యా? యేడేండ్ల వాడు పెండ్లి ముచ్చటయినా తీరని స్థితిలో వెళ్ళిన భర్త తిరిగి యీనాడు తన మేడకు వస్తాడని ఆనందంగా యెదురుచూస్తూవుంది యీ పరిస్థితిలో నలగామరాజు యెలా వున్నాడయ్యా—

కన్నులనిండా నీరునింపె నల - గామరాజు దేవ
ఎన్నిగతులు నాకికపైన రానున్నవో పరమేశ
కన్నతండ్రివలె పెంచినవాడు - నేడు దూరమాయె
ఎన్నో ఆశలు పెట్టుకున్నా - అల్లుడాగిపోయె
ఇరువురిమధ్యన నలిగిపోయె నా - జీవితాశలన్ని
దరిదోచని నలగామరాజు ఈ - తీరున నుండంగ

వ. తెల్లవారుసరికి నాగమ్మ నలగామరాజుకడ చరచరావచ్చి, రాజా నలగామరాజా! నీ అల్లుని అలరాజుని బ్రహ్మనాయుడు హత్య జేయించాడు. మన పొలిమేరలోన మన చుట్టుపట్లనున్న రారాజులు రాయవారిని చంపిన ద్రోహులమని మనకు సహకారులుగా రాకుండ వుండేటందుకు సహగమనము పేరిట అలరాజుతో పేరిందేవినికూడా మన సత్సాంప్రదాయం ప్రకారం మనం కాల్చివేతుముగనుక రేపు తనచేతి కీలుబొమ్మలైన బాలరాజులను పలనాటికి పట్టాభిషిక్తుల చేయవచ్చు. బ్రహ్మయ్య ఈ దుర్మార్గానికి వొడిగట్టెనని, నాగమ్మ అలరాజును పేరిందేవిని తలంచి దుఃఖపోతుండ అంతఃపురంలో పేరిందేవి యీ వార్త విన్నంతనే—

రగడ

ధరణికిచొరిగెను మొదలునరికినా అరటితుండమటుల
బిరబిరదామలు సేవదీర్చిగా పేరిందేవి నపుడు
తీర్చుకుంటివా నీ కర్తవ్యము తల్లీ నాగమ్మా
నిన్నువలసిన పని ఏమున్నది నీతిమాకులేదు

వ. అమ్మా నాగమ్మా! నా భర్తతోపాటు ఈ పాపిష్ఠి పొంనా విధానాన్ని చూడకుండా నన్నూ పంపుతున్నందుకు నీకు ధన్యవాదాలు తల్లి! ఎందుకన నా భర్త అలరాజు ___

రగడ

మానవత్వమును ప్రాణముకోసం మంటగలపలేదు
బోణముకోసం నీతినియమములు నీటగలపలేదు
ధర్మముకోసము బలియైన కర్మవీరుడతడు
ఎన్ని జన్మములకైనా నా పతి అతడే అలరాజు

వ. అని ఏడ్చుచు సహగమనానికి సిద్ధమై తొలిద్వారము దాటి మలిద్వారమున అడుగిడువంత తన పినతండ్రి నరసింగరాజు ఎదురువచ్చి నంత యా తల్లి పొంగిపొరలు దుఃఖమున___

పిన్నయ్యా ఓ పిన్నయ్యా పిన్నయ్య నరసరాజ
కన్నయ్యకన్నా మిన్నగ పెంచిన పిన్నయ్యా వినర

వ. మొన్న ముద్దు ముచ్చటగా మాకు వివాహం నీ చేతుల మీదుగా జరిపించి, దీవించి, అత్తవారింటి కంపిన పిన్నయ్యా, అట్టి నీ చేతులతోనే___

రగడ

దీవనలిచ్చి పల్లకాటి కిపు దంపర పిన్నయ్య
అల్లునితోడుగ కూతునికూడా అంపర పిన్నయ్య
మాయలేదురా పసుపుగుడ్డలే మాకో పిన్నయ్య
పెండ్లిముచ్చటే తారలేదురా పిన్నయ్య మాకు
కదలిపోయెనా తల్లి గుణవతి కాటిచరికి యప్పుడు
కంటినీటితో భర్త పాదములు కడిగి పేరిందేవి
కాలిపోయెనా కాటిమీద నా కాంత పేరిందేవి

వ. యీ ప్రకారంబున నలరాజు మరణవార్త పేరిందేవి సహగమనము రాయబారం విఫలమయిన సంగతులన్నీ పిరమేడపికి తెలియవచ్చినంత బాలరాజులు బ్రహ్మనాయుడు కర్మపూడికి సైన్యసమేతంగా కదలిరెట్లనా—

పాట

జననాథుల జయభేరి మ్రోగె
పతాలమే కక్కటిల్లగ దిక్కటంబులే పెకిలి పనగ
రెట్టలుదట్టుచు హూంకరించుచు నినాద ఘోషలన్
సలుపగ విరోధులందరతి చింత తమ తలలు నిలకు
వంచగ అదే కనుడు ॥జననాథు॥

వ॥ యీ విధంబున పెద్దలంత యుద్ధానికి వెళ్ళగ బ్రహ్మనాయుని కుమారుడైన బాలచంద్రుడు బొంగరాల ఆట కెళ్ళాడు. వెళ్ళినవాడు బొంగ

రానికి జాలెతాదుపోస బజాఎవెంట నీస్నదెమ్బచుంకీన కోమటివారి అమ్మాయి కొంకి ట్టాను. అప్పుడు ఆ అమ్మాయి యేమంటున్నది—

ఒగడ – ఒగడు

పెద్దలు పిన్నలు నాగసానిపై – యుద్ధంబుకేగ
అదుచుండిహా దొంగవాలు నీ – అందమారిపోను
అనవిరి బాలుడు ఇద్దైపెలుచున – సిరై నిచ్చినాడు
యెన్నిఒట్టినా ఒదుజపబుకక – యోగాలపోయాడు

వ॥ వెంటనే బాలుదు అమెకు క్షమాపణజెప్పి తల్లి దగ్గరకొచ్చి నమస్కరించి—

పూజనీయుడౌ తండ్రియెక్కడికి – పోయెనమ్మ నేడు
పెద్దలందయును యుద్ధముజేయుగ – పోయినారటమ్మ
కార్యమపూడికి పోయినాదురా – కన్నతండ్రి నేడు
కాపురాజుతో కార్యముతీర్చక – కదలేవస్తారు
పాలుగారు పసిపాపలుమీరట – కేగరాదు తండ్రి
తల్లిరో యెంతటమాటరింటి – మీ నోటవెంట నేడు
పీఠదైన బ్రహ్మయనాయునికి – యిల్లాలుపునయ్యా
పిరికిమందును కన్నబిడ్డలకు – నూరిపోయతగునా
వెరపుచెందునా కోరసింగము – కరినిగాంచినపుడు
అలగి సంద్రముప్పొంగినవాడు – ఆ గునలోకాలు
దీవెనలిచ్చి పంపుము అమ్మయని – ధీరతపలికాడు

వ॥ అప్పుడు అయితాంబ దీవించి, నాయనా! నీ భార్య మాంచాలితో చెప్పి ఆమె దీవెనలను అందుకొని పోయిరమ్మని బాలుడు మాంచాలి మేడకు పయనమయ్యె. భర్తరాక నెరింగిన మాంచాల బాలుండు పరికించుచుండ యంతలో బాలుడచటదెంచి——

రగడ – రాగము

యేడువారపు నగలనుబెట్టిన – యింతినిజూచాడు
పట్టుది జరితాచు చీరగట్టిన – పడతిని జూచాడు
పున్నమచంద్రుని ధిక్కారించును – పసిడిబొమ్మనరసి
కన్నుచెదరి కామాంధకారమున – తన్నుతానే మరచి

ఆమె అందము పొగుడుతాడా ॥సై॥
ప్రేమభిక్షను వేడుతాడు „
కామాన్ని తీర్చమంటాడా „
కౌగిట చేర్చమంటాడా ॥భళి॥
నన్ను మన్నించమంటాడా „
నిన్ను విడనాడనంటాడా „
పిచ్చియెత్తిన కోతిచందాన బాలుడా
వచ్చినపని మరచినాడా ॥ఓ భారతీయుడా॥

వ॥ అపుడు మాంచాల, నాథా బాలచంద్రా! దేశానికి వెన్నెముకైన యువతీ యువకులు కామాంధులమై కర్తవ్యాన్ని మర్చిపోయినట్లైతే –

పా ట

నగరా వినఁజూచినా – బాలచంద్ర ॥నగరా॥
నగరుడు విన్నచో – ॥నగరా॥
దేశము హరియించి – అలిరాజువాధియించి
పాలించు నాగమ్మ పనతేల్చుకొని రమ్మా
శత్రు యఁరపఁలు క్రమ్మి చిమ్మి
ధాత్రిపై విజయమ్మ తెమ్మీ
బాలిసత్వము నోర్వలేము
బ్రతికినా చచ్చినా స్వర్గము ॥నగరా॥

పింగాల జగడమా – రంగాన జరుగగ
అంగాన చెలిమేమి – సింగారముగ నుండు
రక్తతిలకము నుదుటబెట్టి
కరకుక త్తికరమఁబట్టి
శత్రుమూకను చెదరగొట్టి
జయము చేకొనకున్న శత్రువులు ॥నగరా॥

వ॥ అనవిని బాలుండు ఓ మాంచాలా! అందంబుల గనియైన నిన్ను గాంచినంత మనసు మనసులో లేక అట్లంటి దీవింపవే దేవి మాంచాలా అన. అపుడు మాంచాల—

గీ॥ ధర్మయుద్ధము కేగెడి కర్మవీర!
చేరి శత్రుల నెదురించు వీరబాల!

యుద్ధమందున నీకత్తికెదురు లేదు !
తెమ్మ విజయమ్మ ! యిదె కృపాణమ్మ పొమ్మ !

వ॥ భార్య దీవెనల నందుకొన్న బాలుడు__

ఆర్గురు తమ్ములు అన్నా బాలుడు - అశ్వంబులపైన
అంబరవీధిన కారెమపూడికి - అపుడే వెళ్ళారు

వ॥ అక్కడ కార్యమపూడిలో మరల పంపిన భట్టు మూర్తి రాయబారము విఫలమయ్యెనని బాలుడు విని ఏమంటున్నాడు__

రగడ - రాగము

అడిగిన మాచెర్లివ్వనన్నది - అంతా మీదంది
యేమైనా మాచెర్లను మనకు - యిస్తేనే సంధి
కాదంటే యిక ఘోరయుద్ధమున - జయించి తీరాలి
నాగుమాంబ తంత్రాలముందు - బలిజంతువు లవుతారు
సిగ్గుపీడి యీ రాయబారమున - కొగ్గితిరా తలలు
సంధిలేదు ముమ్మాటికి లేదు - సాగండన్నాడు

వ॥ ఇంతలో ఒక సేవకుడొచ్చి దేవా ! బ్రహ్మయ్య నాయుడా__

రగడ

దండుతోడ నాగమ్మ కారెమపూడికి - కదిలింది
అంతులేని ఆ సేనావాహిని - అజేయముగ నుండె
యిసుకజల్లినా పడనెడమేమియు - పుడమిపైన లేదు
నాగులేటి దరిదాపుకె వచ్చెను - నాగమ మూకంత

రగడ

రాజులను సరదార్లను కూలీ - రైతుల జూచాడు
మాలకన్నమను బాలచంద్రుని - మన్నన జూచాడు
నాగమసేనలు కత్తిమోతకె - తగవు యుద్ధమునకు
మాలకన్నమా సేనానిగ రణ - భేరి వేయమనె

వ॥ యింతలో.—

రగడ

సింహానాదమె చేసెను నాగమ - సేనలో చెలరేగి
తనకెదిరికి భేదంబు తెలియని - తికమకగా నుండె
ప్రళయకాళివలె నాగసానింక - పయనము అయినాది

వ॥ అంతట బ్రహ్మనాయుడు.—

రగడ

రణవీరకొణం బట్టునో ॥సై॥
రణమో రణమో యంటినో ॥
కన్నమదాసే కదలెరా ॥
సేనలన్ని చెలరేగాయా ॥భళానంటి॥

వ॥ యీ ప్రకారంబున సేనలన్నీ.—

పట పట పట పట పండ్లు గొరుకుమను - పటుతరగతి వేగ
కట కట కట కట కోరలొరిపిడికి - చిటపటమనె నిప్పల్

రెట్టలు దట్టుచు అరేరేరేయని - మిట్టిపడుచు వేగ
పొట్టిమీసములు పట్టిదువ్వి - కనుబొమలు ముడియబట్టి
పతాకత్తులా కటార్లుబాకులు - తటాలునందుకొని
పెళ్ళుమని కక్కటిల్లుచును - దిక్కటంబు లదరగను
గండ్రగొడ్డండ్లు కత్తులుబాణా - కర్రలు చేబూని
పేండ్రమైన రోకండ్లు గుదపలును - బిండివాలములును
తళతళనాకసమందు మెరయగా - తలపడెదిరువాగు
కరులు సేనలను నురుమాడుచును - మున్ముందు కేగుచుండ
రణభేరి ధణధణలకు భరపె - దద్దిరిల్లుచుండ
శరవేగంబున శత్రుసేనలో - చొరబడి దాలుండు
ధరణిమీద నరవీరులతలలు - తరుగుచు దాలుండు
విచ్చుకత్తి నరవీరులరొమ్ముల - పమ్మిచిమ్ముచుండ
గుండెలు ప్రేవులు పొక్కుమ్మడిగా - దుండెపై జార
కొండలరీతిగ శవములన్నియు - గుట్టలు బడుచుండ
నెత్తుపచిమ్ముచు తలలు మొండెములు - దొర్లాడుచునుండ
శత్రుసేనలు చెదరిబెదిరెను - చెట్లకు గుట్టలకు

వ॥ ఈరీతి పూర్వమార్గమున పారిపోవు సేనల పురికొల్పుచు నరసరాజు ముందు కురవడించగా.—

రగడ - రాగము

మిడిసి భగ్గుమని మండుచు వచ్చిరి - పిడుగు చందమున
పరికివేతు నరసింగ రాజయిక - రమ్మని బాలుండు

యెదురుబళ్ళ యద్ధానికి తలపడె - యిద్దరు సరదార్లు
రెండుకొండ లొక్కుమ్మడి ఢీ కొను - గండుమిగులుచుండ
మూటిగ బాలుని దొక్కలో బల్లెము - నాటె నరసరాజు
వేటుబడ్డపులి యిడ్డచందమున - గిటుచు దంతములు
తెప్పరిల్లి నరసింగరాజుపై - కుప్పుళించిదూకి
దెబ్బకు నరికెను నరసరాజుతల - దొర్లె ధరణిపైన

వ॥ ఇట్టి సంకుల సమరమందు కొమ్మపౌరుషము కొడెగిత్తలు తుమ్మి చిమ్మివేయుచుండ—

రగడ

పందలాది ప్రజకూలిరా ॥సై॥
వీరులంత నేలకొరిగిరా ,,
మలిదేవరాజులు చెల్లిరా ,,
కన్నమదాసే కూలాడా ॥భళానంటి॥
వందలమందిని కూల్చిరా ॥సై॥
పైరిబలముల చీల్చిరా ,,
పల్లనాటి పులిబిడ్డరా ॥భళా॥
బాలుడు భుమిపై వ్రాలాడా ,,
అన్నదమ్ములా రక్తము ॥సై॥
వాగులేరై పారెరా ,,
మొండెములన్ని నాయనా ,,
యెత్తిపోతలే దూకాయా ॥భళా॥

రక్తమందునా డోకుచు ॥సై॥
యెత్తిన కత్తిని దించక „
శవాలపై నాగమ్మను „
నాయుడు బ్రహ్మయ చూచాడా ॥భళావంటి॥

వ॥ వో నాగమ్మా !

రక్తదాహము తీరక యింకా – కత్తి బట్టినావా
అన్నదమ్ములను చీలదీసి – యిట్లందర్ని చంపావా
పాలనాటి కులస్త్రీల పుస్తెలు – పసుపుకుంకాలు
నేలగలిపితివి నాగమ్మా నీ నీతి పాడుగాను
కట్టుకొనుము యీ శవాలగుట్టకు – పట్టము అన్నాడు
యేలుకొనుము యీ శ్మశానభూమిని – యేక ఛత్రముగను
వెళ్ళుచుంటినె తపము జేసికొన – తల్లీ నాగమ్మ
అని బ్రహ్మయ్య నలగొండలవంకకె – అడుగుబెట్టినాడు

వ॥ ఇంతలో—


పోరున తొరిగెడి వీరులవలె రవిజారె పశ్చిమాద్రి
వీరమోధులా పేసిరక్తమటు లెర్ర బారె నింగి
శకలరీతిగ కారుచీకటులు క్రమ్మెను వల్లికల
గొడుగోడుమని ఏడ్పులు కొండలు మారుమ్రోగుచుండ

రాబందులు పెను గ్రద్దలు రెక్కల చప్పుడు లేచిందా
కుక్కలు నక్కలు నాగము చుట్టు కూయసాగెనయ్యా
పల్లనాటియుద్ధము ముగిసిందీ పల్లకాడుచేసి


అన్నదమ్ముల పోరుతో ॥సై॥
పతనమైన పల్లనాడురా ”
తెల్లదొరలకే చిక్కెరా ”
కొల్లగొట్టి పోయారురా “
పాలబాయి పల్లనాడరా ”
కిరుప్పలకిరపై నిలచిందా ॥భళ॥

సంపూర్ణము

—:o:—



32



నాజర్ రచనలు

1. పల్నాటి యుద్ధం — బుఱ్ఱకధ రూ. 10-00
2. బొబ్బిలి యుద్ధం — బుఱ్ఱకధ రూ. 1
3. అల్లూరి సీతారామరాజు — బుఱ్ఱకధ రూ.
4. వీరాభిమన్యు — బుఱ్ఱకధ రు

వయువారు :

శ్రీ రామా బుక్ డి

రాజగోపాలచారి రోడ్డు, విజయవ

Check List

Book Number	PSOIG 398	**Date**	20-10-2022
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	CI, 2, 37		
Missing Pages	NO		
Prepared By	Shameera	**Cutting By**	Shameera
Scanned By	Swathi	**Pages**	35